క్లుప్తంగా

బీజేపీలో పలువురి చేరిక



ఎడపల్లి(బోధన్): మండలంలోని బ్రాహ్మణపల్లి, బాపునగర్ గ్రామ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కరణ్‌రెడ్డి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, మండల అధ్యక్షుడు పోచారం, సర్పంచ్ ఇంద్రకరణ్, నాయకులు సుక్క రాజు ఉన్నారు.

సమ్మె నోటీస్ అందజేత



ఆర్మూర్‌టౌన్: తమ సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 15నుంచి సమ్మె చేస్తామంటూ కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు సోమవారం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజా, ఆర్డీవో కార్యాలయ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్‌కు, ఏసీపీ జగదీష్‌చందర్‌కు, తహసీల్దార్ శ్రీకాంత్‌లకు సమ్మె నోటీసులను అందజేశారు. సమ్మెకు సీఐటీయూ మండల కన్వీనర్ కూతాడి ఎల్లయ్య మద్దతు తెలిపి, మాట్లాడారు. ఏఎన్ఎంల కొత్త నోటిఫికేషన్‌ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేసి కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు వెంకటేష్, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు స్వప్న, సువర్ణ, రాజగంగు, రాజవ్వ, సుజాత, విజయ పాల్గొన్నారు

నియామకం



పెర్కిట్(ఆర్మూర్): కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్‌గా ఆలూర్ మండలం దేగాం గ్రామానికి చెందిన ప్రమోద్ నియమితులయ్యారు. దేగాం గ్రామంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి మార చంద్రమోహన్ ఆధ్వర్యంలో నాయకులు ప్రమోద్‌కు అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఆలూర్ మండల అధ్యక్షుడు ముక్కెర విజయ్, మండల ఇన్‌చార్జి జీవన్, సాయిబాబా గౌడ్, మాజీద్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు



బోధన్‌టౌన్(బోధన్): నిజాం దక్కన్ షుగర్స్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తు కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 10వ రోజు కొనసాగాయి. పలు కార్మిక సంఘాల నాయకులు వీరికి మద్దతు తెలిపారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాలను ఆదుకునే ప్రభుత్వం కార్మికులను ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఫ్యాక్టరీ కార్మికులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించండి



వర్ని: చందూరు మండలం లక్ష్మీ సాగర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్‌ను సోమవారం బాధిత రైతులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. లక్ష్మీ సాగర్ ప్రాజెక్టులో మేడిపల్లి, లక్ష్మాపూర్, కారేగం గ్రామాలకు చెందిన రైతుల పొలాలు మునిగిపోయాయని, నేటి వరకు పరిహారం చెల్లించలేదని, వెంటనే రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లక్ష్మాపూర్ సర్పంచ్ సత్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు



కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్‌లో సోమవారం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.పశువైద్యుడు రాజశేఖర్‌రావు, సర్పంచ్ అశోక్, సిబ్బంది ప్రవీణ్‌రెడ్డి, జమీల్ ఉన్నారు.

రైతులు మంత్రి పక్షమే..

మోర్తాడ్(బాల్కొండ): బాల్కొండ నియోజకవర్గంలో రైతులు మంత్రి ప్రశాంత్‌రెడ్డి పక్షాననే ఉన్నారని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. మోర్తాడ్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సదస్సులో రైతులు ఎవరు పాల్గొనలేదని పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారని వెల్లడించారు.

ప్లాస్టిక్ నిషేధం ఏదీ?

- బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు
- పట్టించుకోని అధికారులు


ఆర్మూర్ బస్టాండ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు

ఆర్మూర్ టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు దర్శనమిస్తున్నాయి. ఏ దుకాణాల్లో చూసిన ప్లాస్టిక్ కవర్లు వాడకం కనిపిస్తుంది. తక్కువ మైక్రాన్లు కలిగిన ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాయి. కానీ వాటిని మున్సిపల్ పరిధిలో మాత్రం పూర్తిస్థాయిలో నిషేధించలేకపోతున్నారు.

ప్రజల్లో మార్పు వస్తేనే..

పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పు ఎంతో తీవ్రంగా ఉందని, దేశంలో ప్లాస్టిక్ నివారణ చేపట్టాలని పర్యావరణ వేత్తలు అంటున్నారు. కానీ ప్రతి ఒక్కరి నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకం ఒక భాగమైంది. ప్లాస్టిక్‌ను నియంత్రించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత కృషి చేస్తునప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆశించిన ఫలితాలు రావడం లేదు. ప్లాస్టిక్ నిషేధంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాల్సిన అధికారులు ఇటువంటి చర్యలు చేపట్టడం లేదు. క్షేత్రస్థాయిలో అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేసి మామ అంటున్నారు. పాలిథిన్ కవర్ల వాడకంలో అనేక అనర్థాలు ఉన్నాయన్న ఉద్దేశంతో ప్రభుత్వం 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వం నిషేధించింది. అయినప్పటికీ బహిరంగ ప్రదేశంలో రోడ్ల పక్కన ఎక్కడ ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్నాయి. కూరగాయలు, పండ్లు, సరుకులు విక్రయించే వ్యాపారులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నారు. ఇప్పటికైనా ప్లాస్టిక్ విక్రయిస్తున్న వ్యాపారులపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ప్రత్యేక దృష్టిసారిస్తాం..



ప్లాస్టిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించి ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేసేందుకు చర్యలు చేపడుతాం. ప్లాస్టిక్ విక్రయిస్తున్న వారికి జరిమాన విధిస్తాం. పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు మున్సిపల్ అధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తాం.

–ప్రసాద్‌చౌహాన్, మున్సిపల్ కమిషనర్, ఆర్మూర్

క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి


బోధన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షకీల్

బోధన్‌టౌన్(బోధన్): రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే షకీల్ స్పష్టం చేశారు. పట్టణంలోని అప్నా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం రాత్రి పాస్టర్స్ ఫెల్లోషిప్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను పాస్టర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్షుడు అంతయ్య, ప్రతినిధులు ప్రభాకర్, స్టిఫెన్, థామస్, జ్యోతిరాజ్, ఎడ్వర్డ్, పాల్, తిమోతి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాలి


మాట్లాడుతున్న ఎంపీపీ బుద్దె సావిత్రి

బోధన్‌రూరల్(బోధన్): అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎంపీపీ బుద్దె సావిత్రి అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలోని కొనసాగుతున్న అభివృద్ధి పనులు, పనుల పురోగతిని అధికారులు సభలో వివరించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వారి గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, ఎంపీడీవో పర్బన్న, ఎంపీవో మధుకర్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి పలువురి చేరిక


సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నేతలు

బాల్కొండ/వేల్పూర్: మెండోరా మండలం సావెల్ మాజీ ఎంపీటీసీ నేల్లా తిరుపతి సోమవారం మోర్తాడ్‌లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతోపాటు పలువురికి ముత్యాల సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అలాగే వేల్పూర్ మండలం పడగల్ గ్రామస్తులు సైతం కాంగ్రెస్‌లో చేరారు.

బాన్సువాడలో కాంగ్రెస్ విజయం ఖాయం

రుద్రూర్: బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని సెగ్మెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ ధీమా వ్యక్తం చేశారు. పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో రోజురోజుకు కాంగ్రెస్ బలోపేతం అవుతుందని, ఇది గుర్తించి పలువురు పార్టీలో చేరుతున్నారని అన్నారు. డీసీసీ ఉపాధ్యక్షుడు గంగాధర్ దేశాయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్, డీసీసీ కార్యదర్శులు కొట్టం మనోహర్, సుంకిని హన్మంతు, నాయకులు షాహీద్, పవన్‌కుమార్, సాయిలు, రాజు, గంగాధర్, సతీష్, రఘు పాల్గొన్నారు.

బోధన్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలి

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో ఐటీఐ, పాలిటిక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేసి, ప్రభుత్వ పాఠశాలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించి ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఆయన ఎమ్మెల్యే షకీల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సాయికుమార్ మాట్లాడుతూ. పట్టణంలోని వసతిగృహాలను, ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్యే సందర్శించి, సమస్యలను పరిష్కరించేలన్నారు. మన ఊరు– మన బడి కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను చేర్చాలన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య కోసం నిధులు కేటాయించాలన్నారు. మధుమలాంచ పాఠశాలలో ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని కోరారు. డివిజన్ నాయకులు శివాజీ, మహేష్, రాజు, బాబు తదితరులు ఉన్నారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి



బోధన్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నేతలు.. దూదిగాంలో జెండాలతో అధికారులు, ప్రజాప్రతినిధులు

బోధన్‌టౌన్(బోధన్): స్వాతంత్ర్య దినోత్సవం రోజు పట్టణంలోని ప్రతీ ఇంటిపై, ప్రధాన కూడళ్లలో జాతీయ జెండా రెపరెపలాడాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆనాటి దేశ విభజనను నిరసిస్తు అంబేడ్కర్ చౌరస్తాలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. నాయకులు వాసు, గంగాధర్, రవి, కృష్ణ, వెంకటేష్, వేణు, వినోద్ పాల్గొన్నారు.

ఇంటింటికీ జాతీయ జెండాల పంపిణీ..

బాల్కొండ/పెర్కిట్/ఆర్మూర్‌టౌన్/రెంజల్: మెండోరా మండలం దూదిగాం గ్రామంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా సోమవారం జీపీ ఆధ్వర్యంలో ఇంటింటికి జెండాలను ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ సుజాత పంపిణీ చేశారు. అనంతరం గృహలక్ష్మి దరఖాస్తులను పరిశీలించారు. అలాగే మామిడిపల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను అందజేశారు. ఆర్మూర్‌లో మునిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, అధికారులు ఇంటింటికీ జాతీయ జెండాలను అందజేశారు. రెంజల్‌లో ఎంపీడీవో శంకర్, సర్పంచ్ మర్ల రమేశ్‌కుమార్ జెండాలను ప్రజలకు పంపిణీ చేశారు.



మామిడిపల్లిలో జెండాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు.. ఆర్మూర్ పట్టణంలో..

రైతులు మట్టి పరీక్షలు చేయించాలి


రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

వర్ని: ప్రతి సంవత్సరం రైతులు మట్టి పరీక్షలను చేయించాలని రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సురేష్ సూచించారు. చందూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం నా నేల – నా దేశం వారోత్సవాల్లో భాగంగా రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. రైతులు శాస్త్రజ్ఞుల సూచనల మేరకు వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులను పొందవచ్చునన్నారు. భూసారం నిర్వహణ, మట్టి నమూనా సేకరణ, మట్టి పరీక్షల ప్రాముఖ్యత, నేల సారం పెంపొందుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, చందూర్ సహకార సంఘం అధ్యక్షుడు అశోక్, ఏఈవో సౌజన్య, మాధవరావు, ఉపసర్పంచ్ శేఖర్, రాంరెడ్డి, రుక్మిణి, సాయిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఆర్మూర్‌టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసువెళ్లాలని పీసీసీ ప్రచార కమిటీ సభ్యులు కొల వెంకటేష్ అన్నారు. పట్టణంలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 'తిరగబడదాం.. తరమికొడదాం..' కార్యక్రమ వివరాలు, కేసీఆర్, మోదీ ప్రజలను మోసం చేసిన తీరుపై చార్జ్‌షీట్ గోడపత్రులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఎన్నికల్లో హామీలు ఇచ్చి, నెరవేర్చని వాటిని ప్రజలకు వివరించాలన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. నాయకులు జిమ్మిరవి, అజ్జు, బట్టుశంకర్, మీసాల రవి, బాలకిషన్, శ్రీకాంత్, అవేజ్ పాల్గొన్నారు.

కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష



వేల్పూర్: తెలంగాణాకు సీఎం కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మోర్తాడ్, ఏర్గట్ల మండలాలకు చెందిన మైనారిటీ నాయకులు సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి వారికి పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మైనార్టీలను గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని, కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి


నందిపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు


మాక్లూర్ మండలంలో బూత్‌కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందిస్తున్న నాయకులు

నందిపేట్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించి, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేయాలని మండల అధ్యక్షుడు మాచర్ల సాగర్ సూచించారు. మండల కేంద్రంతోపాటు శాపూర్ గ్రామంలో సోమవారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. 28 మంది బూత్ కమిటీ సభ్యులను నియమించారు. ఒక్కో సభ్యుడు 60 మంది ఓటర్లను ప్రభావితం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ ఎర్ర ముత్యం, సయ్యద్ హుస్సేన్, కృష్ణ, మల్లేష్, సర్పంచులు మహేందర్, మురళి పాల్గొన్నారు.

మాక్లూర్: మండలంలోని గంగరమంద గ్రామంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు బడుగు సత్యం, మామిడిపల్లి సర్పంచ్ చింత మల్లారెడ్డిలు బూత్‌కమిటీలను నియమించి నియమాక పత్రాలను అందజేశారు. సర్పంచ్ అనుగు గంగాధర్, గోపాల్ నగేష్, చిన్నాపూర్ ఎంపీటీసీ సత్యనారాయణ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దులగుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి తల్లిదండ్రులు శివాలయంలో లింగానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించారు. భక్తులు తీర్థప్రసాదాలతోపాటు అన్నదానం స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు సుమన్, గంగారెడ్డి, గంగాకిషన్, లక్ష్మన్, మల్లయ్య, చిన్నారెడ్డి, మీనాచందు, శ్రీనివాస్, ఆనంద్ ఉన్నారు.

సంక్షిప్తం

బీజేపీ కార్యాలయం ప్రారంభం



నందిపేట్ (ఆర్మూర్): మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఆర్మూర్ బీజేపీ నాయకుడు పైడి రాకేష్‌రెడ్డి ప్రారంభించారు. మండల అధ్యక్షుడు భూతం సాయరెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ కన్వీనర్ పాలెపు రాజు,ఆలూరు విజయ భారతి పాల్గొన్నారు.

డొంకేశ్వర్‌లో..

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్‌లో బీజేపీ మండల పార్టీ కార్యాలయాన్ని ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు పైడి రాకేశ్ రెడ్డి ప్రారంభించారు. నాయకులు సురేందర్, మారంపల్లి గంగాధర్, సంజీవ్, చిన్నారెడ్డి, సాగర్, మహేందర్, సుమన్,సాయన్న ఉన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తుల పరిశీలన

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలో గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తున్నారు. సోమవారం పలు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేశారు. తహశీల్దార్ రవీందర్, ఆర్ఐ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రాజు ఉన్నారు.

ఆర్మీ జవాన్లకు సన్మానం

ఎడపల్లి(బోధన్): ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా ఎడపల్లిలో ఆర్మీ జవాన్లు కేసరి అంజాగౌడ్, గంగాధర్, హాజీలను సర్పంచ్ ఆకుల మాధవి సోమవారం సన్మానించారు. గ్రామం నుంచి ముగ్గురు జవాన్లు పని చేయడం సంతోషదాయకమని సర్పంచ్ పేర్కొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడి సతీమణికి..

ఆర్మూర్‌టౌన్: రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్‌లోని స్వాతంత్ర సమరయోధుడు కర్తం విట్టాగౌడ్ గారి సతీమణి లక్ష్మీబాయిని సత్కరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ అధ్యక్షుడు పట్వారి గోపికృష్ణ, కార్యదర్శి తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకుడికి..

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్‌ను ఎంఈవో రాజ గంగారాం ఘనంగా సన్మానించారు. విద్య, గోపికృష్ణ, ప్రవీణ్ పవార్, వేణు తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

రుద్రూర్: కోటగిరికి చెందిన మధులిక అనే గర్భిణిని సోమవారం 108 అంబులెన్స్‌లో బాన్సువాడ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించింది. పురిటి నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్ సిబ్బంది వాహనంలోనే ప్రసవం చేశారు. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు.

జీపీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ

రెంజల్(బోధన్): మండలంలోని కిసాన్‌తండాలో సోమవారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు అధికారులు, ప్రజాప్రతినిధులు భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్ జాదవ్ జమున, ఎంపీడీవో శంకర్, మర్ల రమేశ్‌కుమార్, జాదవ్ గణేశ్‌నాయక్, సాయిలు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

టార్పాలిన్ల పంపిణీ

బాల్కొండ: ముప్కాల్‌లో, మండలంలోని కొత్తపల్లిలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సోమవారం పలువురికి టార్పాలిన్లను అందజేశారు. అధ్యక్షుడు ముస్కు నర్సయ్య, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, సభ్యులు మునీరొద్దీన్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఆరోగ్యకిట్లు..

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థినులకు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆరోగ్యకిట్లు పంపిణీ చేశారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటి వైస్ చైర్మన్ దొల్ల రాజేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాజారెడ్డి, సర్పంచ్ ఏనుగు గంగారెడ్డి, ఎంపీటీసీ గంగారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల నిరసన



ఎడపల్లి(బోధన్): దేశ విభజన గాయాల స్మారక రోజు సందర్భంగా సోమవారం ఎడపల్లిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కరణ్‌రెడ్డిలు నోటికి నల్లవస్త్రాలు ధరించి నిరసన తెలిపారు. బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, మండల అధ్యక్షుడు పోచారం, సర్పంచ్ ఇంద్రకరణ్, సీనియర్ నాయకులు రాజు పాల్గొన్నారు.

108 సిబ్బంది ఔదార్యం

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ శివారులో సోమవారం సాయంత్రం ఓ వ్యక్తి బైక్ అదుపుతప్పి కిందపడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని బాధితుడిని ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతడి వద్ద ఉన్న రూ. 4700నగదు, మొబైల్ ఫోన్, ఇతర విలువైన పత్రాలను 108 సిబ్బంది ఆర్మూర్ హాస్పిటల్ డాక్టర్ అజయ్‌కు అందించి, క్షతగాత్రుడి కుటుంబ సభ్యులకు అందించాలని కోరారు.

గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

కమ్మర్‌పల్లి: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం కోనాపూర్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ చిన్నోళ్లరెడ్డి నిరుద్యోగ యువకులతో కలిసి గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పథకాలను, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరిలో ఫీవర్ సర్వే

రుద్రూర్: కోటగిరిలోని 17వ వార్డులో సోమవారం మండల ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్దన్ ఆధ్వర్యంలో సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.

కుటుంబాన్ని శక్తివంతంగా మార్చుకోవాలి



నిజామాబాద్ సిటీ: మహిళలలో అనేక శక్తి దాగి ఉంటుందని, ఈ శక్తితో తన కుటుంబాన్ని శక్తివంతంగా మార్చుకోవాలని ఈశ్వరీయ విద్యాలయం ఉమెన్స్ వింగ్ చైర్‌పర్సన్ నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ సవిత దీదీ(మౌంట్ అబు) అన్నారు. రాజస్థాన్ రాష్ట్రం మౌంట్ అబు నుంచి డాక్టర్ సవిత, హైదరాబాద్ సబ్ జోనల్ ఇన్‌చార్జి బ్రహ్మకుమారీ కుల్‌దీప్ దీదీల ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలో మూడురోజుల పాటు జరిగే కార్యక్రమాలు ప్రారంభించారు. ఈసందర్భంగా నగరంలోని మహిళ కళాశాల కంఠేశ్వర్, మేర్‌భవన్, స్నేహ సొసైటీ, కంఠేశ్వర్‌లోని ఆరోగ్యరక్ష కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కుటుంబంలో శాంతిని, సంతోషాన్ని పెంపొందించటం, పిల్లల సమస్యలకు పరిష్కారాలు, మహిళల విద్య, ఆరోగ్యం, భద్రత, మహిళలపై హింసను అరికట్టడం, ఆధ్యాత్మికత, మెడిటేషన్ ద్వారా అంతరిక శక్తుల వికాసం ప్రసంగాలు వినిపించారు. రక్షిక, యోగిని, బిందు, పుష్ప, రూప దీదీలు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	గదర్-2 (హిందీ) –11.20 6.15 ఓఎంజీ-2 (హిందీ) –2.55, 9.50
స్క్రీన్-2 –	భోళా శంకర్ (తెలుగు) – 9.10 12.30, 3.50, 7.10, 10.30
స్క్రీన్-3 –	జైలర్ (తెలుగు) –11.15 2.40 6.05 9.30
స్క్రీన్-4 –	భోళా శంకర్ (తెలుగు) –12.00 బ్రో (తెలుగు) –3.20 ఉస్తాద్ (తెలుగు) –6.15 గదర్-2 (హిందీ) –9.30